01ATP30F_01ATP30F.qxd 30-03-2026 PM 11:05 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 31 మార్చి 2026 | పేజీలు : 04


# వెలుగు మహిళా సంఘాల నెత్తిన శఠగోపం

**- నిధులు స్వాహాచేస్తున్న ఓ ఘనుడు - సదరం క్యాంపుకు బిల్లులు డ్రా - శిక్షణ పేరుతో భక్షణకు తెరలేపిన ఆ ఘనుడు**



వెలుగు మహిళల సమావేశానికి అర కొరగా.. హాజరైన మహిళలు

**ధర్మవరం రూరల్ మార్చి 30 ప్రభాతవార్త**

వెలుగు మహిళ సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి వారిని బలోపేతంచేస్తున్నారు. ప్రతి మహిళను లక్షాధికారి చేయాలన్న ముఖ్యమంత్రి లక్ష్యముతో సంఘ సభ్యులకు తక్కువ వడ్డీలతో బ్యాంకుల ద్వారా, సెర్ప్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నారు. వీటిని ఆసరాగా చేసుకున్న అధికారులు ఆ సొమ్ములను తమదైన శైలి లో కైంకర్యం చేసినట్లు ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. ధర్మవరం మండలంలోని దుర్గాభవాని మండల సమైక్యలో 38 వివోఏ సంఘాలు ఉన్నాయి. ఇందులో 9040 మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఘ సభ్యులకు ఆయా బ్యాంకు పరిధిలో రూ. 50 కోట్లు నిధులు, శ్రీ నిధి కింద రూ. 9 కోట్లు, ఉన్నతి నిధులు రూ. 70 లక్షలు, మండల సమైక్య కింద లక్షలు నిధులను మహిళా సంఘ సభ్యులకు తక్కవవడ్డితో జీవన ఉపాధి కోసం మహిళలకు మంజూరు చేశారు. వాయిదాల పద్ధతిలో సదరు మహిళా సంఘ సభ్యులు ప్రతినెల చెల్లింపు చేస్తున్నారు....సదరం పేరుతో మహిళా సంఘం రుణాలు.... దారి మళ్లింపు....ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రతి గ్రామము నుంచి స్వయం సహాయక సభ్యురాలు తన వాటాగా గ్రామ సమైక్యకు రుణాలు చెల్లింపులు చేయడం ఆనవైదిగా వస్తోంది. ఆ రుణాలను మండల సమైక్యకు సుమారు 75 చెల్లింపు చేస్తారు. దుర్గ భవాని మండల సమైక్య ద్వారా గ్రామ సంఘాల్లో ఉన్న మహిళా సంఘాలకు జీవనోపాధి కోసం తక్కువ వడ్డీతో మండల సమైక్య రుణాలను అందజేస్తారు. ఈ రుణాలు ద్వారా వచ్చిన వడ్డీతో మండల సమైక్యలో ఏవైనా కార్యక్రమాలు జరిగినప్పుడు ఆ నిధులను ఖర్చు చేస్తారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపు నిర్వహిస్తారు. వీటి కోసం కార్యక్రమము నిర్వహించినప్పుడల్లా రూ. 12 వేల రూపాయలు.. టెంటు, కుర్చీలు, వైద్యులకు భోజనాలు, టీ..లకు ఖర్చు చేస్తున్నట్లు రికార్డుల్లో లెక్కలు చూపుతున్నారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రి భవనము యందు సదరం క్యాంపు నిర్వహిస్తున్నారు. కేవలం 12 కుర్చీలు వెలుగు అధికారులు ఏర్పాటు చేశారు. కానీ ఓ ప్రైవేట్ సప్లయర్స్ ద్వారా

మిగతా 4లో..




కొద్ది మంది మాత్రమే సమావేశానికి వచ్చి భోజనాలు చేస్తున్న మహిళలు..

# బీటీపీ కాలువల నిర్మాణం పూర్తి చేసి కళ్యాణదుర్గం కరువుకు శాశ్వత పరిష్కారం

- అసత్య ప్రచారాలపై చట్టపరమైన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే సురేంద్రబాబు
- ఎన్‌డీఏ కూటమి సహకారంతో ఆర్డీటీకి FCRA రెన్యూవల్ - కళ్యాణదుర్గంలో ఆర్డీటీ మరో ఆసుపత్రి ఏర్పాటు

**కళ్యాణదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కాలువ నిర్మాణ పనులను పూర్తి చేసి కళ్యాణదుర్గం ప్రాంతానికి కరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపు తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. నియోజక వర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందు కు తీసుకెళ్లి ప్రజల అభిమానం పొందే నాయకుడిగా సేవలు అందిస్తానన్నారు. సోమవారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థా పన చేసి ప్రారంభించిన బీటీపీ కాలువ ప్రాజెక్టు వైసీపీ పాలనలో నిలిచిపోయిందని విమర్శించారు. పనులు ఆలస్యం కావడంతో నిర్మాణ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. అయిన ప్పటికీ ప్రజాప్రతినిధిగా బాధ్యత తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం నష్టాలనైనా భరిస్తూ కాలువ పనులను పూర్తి చేస్తానని ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తనపై ప్రతిపక్షాలు డైవర్షన్ రాజకీయాలు చేస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఎన్నికల ప్రచార సమయంలో కుందుర్పి ఫాదర్ దేవాలయం వద్ద వేలాది ప్రజల సమక్షంలో ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ అనుమతి తీసుకువస్తానని ఇచ్చిన హామీని గుర్తుచేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ సాధించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్డిటి సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలిపారని విషయాన్ని ప్రజలు గుర్తించాలని తెలిపారు. అంతేకాకుండా కళ్యాణ్ దుర్గం లో ఆర్డిటి సారధ్యంలో మరో ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు మాంచి ఫెర్రర్ తనతో చెప్పారని తెలిపారు. అయితే కొంతమంది పాత ఫోటోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు. అభివృద్ధికి అడ్డంకు లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సమస్యలను పట్టించు కోకపోవడం వల్ల గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడిందని ఆరోపించారు. ప్రస్తు తం వేసవి నేపథ్యంలో ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించి తాగునీటి సరఫరా అందిస్తున్నామని తెలిపారు. బీటీపీ కాలువ నిర్మాణం వల్ల కృష్ణా జలాలను తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించి కళ్యాణదుర్గం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

# తెదేపా నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవంను జయప్రదం చేయండి

**- జిల్లా అధ్యక్షులు ఎమ్. ఎస్.రాజు**

**శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి**

ఏప్రిల్ 1 తేదీ నిర్వహించ తలపెట్టిన శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశంపార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కోరారు. సోమవారం సాయంత్రం పుట్టపర్తిలోని సాయి ఆరామం నందు ఎమ్మెల్యే ఎమ్. ఎస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్.ఏస్. రాజు మాట్లాడుతూ, మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖమంత్రి సవితమ్మలతో పాటు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరుకానున్నట్లు తెలియజేశారు. కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్సీ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అమరావతినీ రాష్ట్ర రాజధానిగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడం జరిగిందని ఈ మహోన్నత ఘట్టంలో పాలుపంచుకోవడం ఎమ్మెల్యేగా తనకెంతో సంతోషంగా ఉందన్నారు. మూడు రాజధానుల పేరుతో పరిశ్రమలు రాకపోవడానికి ప్రజలలో భయాందోళన సృష్టించి జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోయారన్నారు. అనంతరం మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తోందన్నారు. పీ 4 పథకం ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మారబోతుందని దానికి ఆద్యుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ లక్ష్మీనారాయణ, సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎం. ఎస్.రాజు

# 'రాజధాని'తో వైఎస్ఆర్‌సిపి మూడు ముక్కలాట ఆడుకుంది

- చట్టబద్ధతతో పార్లమెంటుకు పంపితే జీర్ణించుకోలేకపోతోంది - దేశంలోనే అమరావతిని ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దడమే కూటమి ధ్యేయం
- 'వయో' దృష్ట్యా 'అనంత' మతిభ్రమించి పిచ్చితుగ్లక్‌గా మాట్లాడుతున్నాడు - అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తాం: అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం మార్చి30 ప్రభాతవార్త**

రాజధాని పేరుతో వైఎస్ఆర్‌సిపి మూడుముక్కలాట ఆడుకుందని, అసెంబ్లీలో అమరావతి రాజధానికి ఏకగ్రీవంగా ఆమోదించి చట్టబద్ధత కోసం పార్లమెంటుకు పంపడం జీర్ణించుకోలేకపోతోందని, దేశంలోనే ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా 2028కి పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటోందని, చట్టబద్ధత కల్పించిన తర్వాత రైతులు స్వచ్ఛంధంగా భూములు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను ప్రాధేయపడి వైఎస్ఆర్‌సిపి అధికారం చేజిక్కించుకున్న పాలనలో చేసిన తప్పిదం వల్ల రాష్ట్రం 25ఏళ్ల అభివృద్ధి వెనక్కి తీసుకెళ్లిందే తప్పా ప్రజల సంక్షేమం కోసం శాశ్వత నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. రాజధానిని రియల్ఎస్టేట్ వ్యాపారంగా మారుస్తున్నారని, వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా వుందని, మూడు రాజధానులు అంటూ కాలం వెళ్లబుచ్చడమే తప్పా ఎక్కడైనా నిర్మాణాలు ప్రారంభించారా అని ప్రశ్నించారు. 2014లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విడగొట్టి ఆంధ్ర ప్రదేశ్‌ను ఒట్టిచేతులతో పంపితే అనుభవశాలి, దేశంలోనే ఓ బ్రాండ్‌గా పేరొందిన చంద్రబాబునాయుడు (సిబిఎన్) అమరావతి రాజధాని ఏర్పాటు చేస్తే దానిని పట్టించుకోకుండా మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడుకోవడమే కాకుండా రాజధాని ప్రాంత రైతులను సైతం రోడ్లపైకి ఈడ్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్ఆర్‌సిపి హాయంలో ఏ ఒక్కరూ ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టిన దాఖలాలు లేవని, ప్రస్తుతం సిఎం, డిప్యూటి సిఎం, మంత్రి నారాలోకేష్, టిజి భరత్‌లు ఆధ్వర్యంలో 20 నెలల్లో 24 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 20లక్షల మందికి ఉపాధి కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వయసు రీత్యా వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మతిభ్రమించినట్లుగా వుందని, పిచ్చితగ్లక్‌గా వ్యవహరిస్తూ లేనిపోని విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని, 40ఏళ్ల రాజకీయ అనుభవం వున్నటువంటి వ్యక్తి అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ఎద్దేవా చేశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడం, రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందించడం ల క్ష్యమని, గతంలో హంద్రీనీవాకు 1800 క్యూసెక్కులు వుండగా రికార్డు స్థాయిలో వంద రోజుల్లోనే 3800 కూసెక్కుల సామార్థ్యానికి కాలువలను వెడల్పు చేసిన ఘనత కూటమికే దక్కుతుందన్నారు. కూటమి చేపట్టే అభివృద్ధిని చూసి వైఎస్ఆర్‌సిపి జీరి ్ణంచుకోలేక లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని, మరో 25 ఏళ్లు కూటమి ప్రభుత్వానికి ఢోకాలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## నేడే ఆఖరు

**అర్ధరాత్రి వరకు ఆస్తి పన్ను చెల్లించవచ్చు**

**- కమిషనర్ ఎం.జస్వంత రావు**

**అనంతపురం మార్చి 30 ప్రభాతవార్త**

ప్రభుత్వం కల్పించిన 50శాతం వడ్డీ మాఫీతో ఆస్తిపన్ను చెల్లించడానికి మంగళవారం అర్ధరాత్రికి గడువు ముగుస్తుందని నగరప్రజలు సకాలంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంత రావు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కార్యాలయంలో కౌంటర్లతో పాటు నగరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు నాలుగు ప్రాంతాల్లో పనిచేస్తాయని ఆయన తెలిపారు.

# సర్పంచ్‌లకు చెక్.. ప్రత్యేక అధికారుల పాలనకు కసరత్తు

- ఇదివరకే సర్పంచులకు చెల్లింపులు నిలుపుదల..
- పంచాయతీ అభివృద్ధికి అత్యవసరమైతే డీడీఓ అనుమతి తప్పనిసరి
- సిద్ధమవుతున్న ప్రత్యేక అధికారుల జాబితా ..?




**రొళ్ల మార్చి30(ప్రభతవార్త):**

రెండు రోజుల్లో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచులకు ప్రభుత్వం చెక్ పెట్టింది. ఏప్రిల్ 2తో వీరి పదవీ కాలం ముగుస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ లోపుగా కొందరు సర్పంచులు నిధులు దుర్వినియోగం చేస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.సర్పంచులు నేరుగా చెల్లింపులు చేయడానికి అవకాశం లేదు. జీతాలు వంటి అత్యవసర చెల్లింపులు చేయాల్సి వస్తే డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆమోదించాలి. సర్పంచ్ సీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులకు థంబ్ వేస్తే నేరుగా ట్రెజరీకి వెళ్లేది. కానీ ఇప్పుడు డీడీఓ లాగిన్ కు వెళుతుంది. ఆయన ఆ ఖర్చులు పరిశీలించి థంబ్ వేస్తేనే ట్రెజరీకి వెళుతుంది. అంతేగాక ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ జిల్లా పంచాయతీ అధికారులకు (డీపీఓ) చెల్లింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైనా కార్యదర్శులు సర్పంచ్ లతో కుమ్మక్కై నిధులు తీసుకునే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో కూడా సర్పంచ్లకు రెండు మూడు నెలల పదవీకాలం ఉండగానే వారి చెక్ పవర్ రద్దు చేసి చెక్ బుక్ లను అధికారులు స్వాధీనం చేసుకునేవారు. ఇప్పుడు చెక్కులతో పని లేకుండా నేరుగా సీఎఫ్ఎంఎస్ ద్వారా నిధులు ఖర్చు చేసుకునే విధానం ఉండటంతో ఈ ఆంక్షలు విధించారు. ఏప్రిల్ నెల 3 నుంచి సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకునేందుకు జాబితాలను సిద్ధం చేస్తున్నారు. మండలాల వారీగా ప్రత్యేక అధికారులను ఎవరిని నియమించాలనే దానిపై జాబితాను సిద్ధం చేసి జిల్లాల కలెక్టర్లకు అందజేయాల్సి ఉంది. అందుకోసం ముమ్మర కసరత్తులు చేపడుతున్నారు. అసలు ఈ ప్రత్యేక అధికారులుగా ఎవరిని నియమిస్తారంటే. జిల్లా వ్యాప్తంగా మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఇద్దరు డిప్యూటీ ఎంపీడీఓలు, ఇద్దరు ఎంఈఓలు, మండల వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ, మండల పరిషత్ పరిపాలనాధికారి వంటి వారిని నియమిస్తారు. మండల స్థాయిలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నప్పటికీ వారిని ప్రత్యేక అధికారులుగా నియమించడానికి నిబంధనలు వర్తించవు.ఎందుకంటే వారే పనులకు సంబంధించి ఎంబుక్, చెక్ మెజర్మెంట్ చేస్తారు. అందువల్ల వాళ్లకే నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఉండదు. కొన్ని మండలాల్లో ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉండటం వల్ల రెండు, మూడు పంచాయతీలకు ఒ కప్రత్యేక అధికారిని నియమించే అవకాశాలు ఉన్నాయి.అయితే తహసీల్దార్, మండల విద్యాశాఖ వంటి అధికారులు బిల్లుల చెల్లింపులో మరింత లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవటంతో పాటు గ్రామ పంచాయతీ వ్యవస్థపై తగినంత అవగాహన లేకపోవడం వల్ల వారిని ప్రత్యేక అధికారులుగా నియమించుకోవడానికి చాలా మంది ఉత్సాహం చూపడం లేదని సమాచారం.

# పేదల సొంతింటి కల సాకారం

**- తాడిపత్రిలో 1024 టిడ్కో ఇళ్లు పంపిణీ**
**- పెదనాన్న, నాన్నకు ఇచ్చిన సహకారం నాకు ఇస్తే బుల్లెట్ వేగంతో దూసుకెళతా**
**- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి**



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్

**తాడిపత్రిఅర్బన్, మార్చి 30 ప్రభాతవార్త**

దాదాపు ఏడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోళ్ల సొంతింటి కల సాకారం నెరవేరింది. గన్నెవారిపల్లి పంచాయతీలోని ఆర్డీటి కాలనీలో నిర్మించిన 1024 టిడ్కో ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. తాడిపత్రిలో మొదటి విడతలో నిర్మాణం పూర్తయిన 1024 టిడ్కో ఇళ్లకు సంబంధించి తాళాలను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్‌లు లబ్ధిదారులకు ఇచ్చి ప్రారంభించారు. తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో రెండు ఫేసుల్లో కలిపి 5184 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేశారన్నారు. వాటిలో ఫేస్ వన్ కింద 2304 గృహాల్లో మొదటి విడతగా 1024 టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ తన పెదనాన్న జె.సి దివాకర్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేశారన్నారు. అలాగే తన తండ్రి జె.సి ప్రభాకర్‌రెడ్డి వల్ల ఈరోజు తాడిపత్రి మున్సిపాలిటీ దేశంలోనే నెంబర్-1గా నిలిచిందని, అంతేకాకుండా ఆటోనగర్ దాదాపు 150 ఎకరాల్లో ఏర్పాటు చేశారని జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో ఆటోనగర్ ఎంత ఫేమస్ అయిందో తాడిపత్రిలో కూడా ఆటోనగర్ అంతకంటే ఎక్కువగా ఫేమస్ అయిందని, ఈ రోజు ఎన్నో కుటుంబాలు ఆటోనగర్‌ను ఆధారం చేసుకుని జీవిస్తున్నాయని జె.సి అశ్మిత్‌రెడ్డి అన్నారు. తాడిపత్రిలో

మిగతా 4లో..



లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందచేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

# నేడు అనంతపురంలో జర్నలిస్టులకు మెగా ఉచిత వైద్య శిబిరం

**జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని : డిపిఆర్‌ఓ వినతి**

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త**

ఈ నెల 31వ తేదీన అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధులకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఏ.బాలకొండయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గం.ల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వారి సహకారంతో జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. అక్రిడిటేషన్ కలిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మెగా ఉచిత వైద్య శిబిరంలో లభ్యమయ్యే వైద్య పరీక్షల వివరాలు ఇలా ఉన్నాయి.రక్తపోటు , ఈసీజీ, టుడే ఎకో, సి బి పి, ఎల్ ఎఫ్ టి, ఆర్ ఎఫ్ టి, లిపిడ్ ప్రొఫైల్, రక్త చక్కెర పరీక్షలు (ఖాళీ కడుపున భోజనం తర్వాత)... ఈ మెగా వైద్య శిబిరంలో లభ్యమయ్యే స్పెషలిస్ట్ సేవలు ఏమంటే జనరల్ ఫిజీషియన్,జనరల్ సర్జన్,కార్డియాలజిస్ట్ (గుండె నిపుణుడు), గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణుడు), ఆర్థోపెడిక్ (ఎముకల నిపుణుడు), న్యూరో ఫిజీషియన్ (నరాల నిపుణుడు),దంత వైద్యుడు, నివిగి (చెవి, ముక్కు, గొంతు),యూరాలజిస్ట్ (మూత్రపిండాల నిపుణుడు), నేత్ర వైద్యుడు అందుబాటులో ఉంటారు.ఈ వైద్య శిబిరానికి హాజరయ్యే జర్నలిస్టులకు ముఖ్యమైన సూచన ఏమంటే... రక్త చక్కెర (ఖాళీ కడుపున) లిపిడ్ ప్రొఫైల్ పరీక్షల కోసం ఉదయం 7:30 గంటలకు ఖాళీ కడుపుతో రావాలి.మెగా ఉచిత వైద్య శిబిరంలో వివిధ విభాగాల్లో నిపుణులైన వైద్యులు సేవలు అందిస్తారు. తదుపరి చికిత్స అవసరమైన వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుంది. మెగా ఉచిత వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య బృందాలు, పారామెడికల్ సిబ్బంది ఏర్పాటు చేయబడ్డాయని నిర్వాహకులు తెలిపారు. మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెగా ఉచిత వైద్య శిబిరంలో గతంలో అక్రిడేషన్ కలిగిన సీనియర్ మీడియా మిత్రులు కూడా వైద్య సేవలు పొందవచ్చునని తెలిపారు.



ఏ.బాలకొండయ్య

# పెద్దమ్మ తల్లీ.... నీకు దిక్కేదమ్మా..?!

- గుడి కూల్చేసి దర్జాగా కబ్జా - అడ్డొచ్చిన వారిపై దౌర్జన్యం, దాడి
- ఆందోళనలో పూజారి కుటుంబం, భక్తులు - నిందితులపై కేసు నమోదు



ఆలయం వద్ద గుడి పూజారి అనురాధ

**అనంతపురం క్రైమ్ మార్చి 30 ప్రభాతవార్త**

అపచారం... అపచారం... ఎనిమిది దశాబ్దాలుగా ఎంతోమంది భక్తుల జీవితాల్లో వెలుగులు నింపిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కొందరు ప్రబుద్ధులు యథేచ్ఛగా కూల్చేశారు. తమ ఇంటికి అడ్డుగా ఉందన్న ఏకైక కారణంగా చూపుతూ కొందరు అక్రమార్కులు ఈ దారుణానికి ఒడి కట్టారు. అడ్డు వచ్చిన పూజారి కుటుంబం పై దౌర్జన్యం దాడికి తెగబడ్డారు. ఎనిమిది దశాబ్దాలుగా నిర్విరామంగా పూజలు అందుకుంటున్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కూల్చేయడంతో బాధిత పూజారి కుటుంబం, భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఘటన అనంతపురం నగర నడిబొడ్డున ఉన్న నాలుగవ రోడ్డులో చోటుచేసుకుంది. బాధితుల కథల మేరకు... ఇక్కడ వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సుమారు 80 ఏళ్ల నాటి నుండి హనుమక్క కుటుంబం పూజలు చేస్తోంది. ఆ తర్వాత ఆమె కోడలు అక్కమ్మ, అనంతరం ఆమె కోడలు గోగుల అనురాధ ఇలా మూడు తరాలుగా ఆలయానికి పూజలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్షాకాలంలో గుడిలోకి వర్షపు నీరు చేరడంతో పూజలకు అంతరాయం ఏర్పడుతోందని నిర్వాహకులు గుడి ఎత్తును నిర్మించతలపెట్టారు. అయితే గుడికి వెనుక వైపున వున్న మరో కుటుంబం ఇటీవల తమ ఇంటి నిర్మాణం చేపట్టింది. పెద్దమ్మ గుడి ఇంటికి అడ్డుగా ఉందని వివాదం ఏర్పడింది. దీంతో గుడిని దౌర్జన్యంగా కూల్చేశారు. అడ్డొచ్చిన పూజారి అనురాధ కుటుంబంపై దాడికి పాల్పడినట్లు బాధితులు విలపించారు. 22 అడుగుల విస్తీర్ణం వున్న స్థలాన్ని ఆలయాన్ని కూల్చేసిన స్థలంలో మరో 14 అడుగులు కబ్జా చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మునిసిపల్, రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆ కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కబ్జా స్థలంలో వెలసిన భవనం



ఆలయాన్ని కూల్చేస్తున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 30-03-2026 PM 11:13 Page 1



## ఇళ్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు-ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం మార్చి 30 ప్రభాతవార్త**

ఇళ్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గృహాలు కట్టించి ఇస్తామని ఇళ్ల మంజూరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 22వ వార్డులో సోమవారం నిర్వహించిన "పేదలకు ఇళ్ల పండుగ" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదలకు ఇళ్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 1.50 లక్షల పేదల పక్కా ఇళ్లు, మరో లక్షటిడ్కో ఇళ్లను ప్రారంభించామన్నారు. 201419 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మూడు విడతల్లో నిర్వహించిన సామూహిక గృహప్రవేశాల ద్వారా పది లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందని గుర్తుచేశారు. అయితే, 2019లో ప్రభుత్వం మారడంతో దాదాపు 6.50 లక్షల ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక, పేదల ఇళ్ల పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఆగిపోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభించి, ఇప్పటికే రెండుసార్లు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో లబ్ధిదారుడికి రూ. 2.50 లక్షల సబ్సిడీ అందజేస్తున్నాయన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మంజూరై, ఆగిపోయిన 1007 టిడ్కో ఇళ్లను ఏడాది కాలంలో పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేలా చర్యలు తీసుకుంటామని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ నటకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు ఆనంద్, కడ్డిపూడి మహబూబ్ బాషా,కావలి రవి, భలే శంకర్, బండి భారతి, ప్రశాంతి, సుమలత, అగ్రహారం కిరణ్, మల్లి,జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ టిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడను సత్కరించిన ఎమ్మెల్యే

**బ్రహ్మసముద్రం మార్చి 30 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ 44 వ అవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్యకార్త అధినేత అనే కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం నారా లోకేష్ సహ కారంతో ఆదివారం ఐటిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్న గౌడను ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీకి తన వంతు అంకితభావంతో పనిచేసినందుకుగాను శాలువతో సత్కరించి నూతన వస్త్రాలు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం పార్టీ కోసం పనిచేసిన వారిని ప్రోత్సహించే పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు సీనియర్ నాయకులకు ఐ టిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెన్నంపల్లిలో పెయ్య దూడల ప్రదర్శన శిబిరం

**కంబదూరు, మార్చి 30, ప్రభాతవార్త**



శిబిరంలో పెయ్య దూడలను ప్రదర్శిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామంలో పాడి వశుసైతులతో పెయ్య దూడల ప్రదర్శన శిబిరం కార్యక్రమాన్ని సోమవారం పశుసంవర్ధక శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డెరెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన దూడల పెంపకం ద్వారా రైతులకు పాడి పరిశ్రమలో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన పెయ్య దూడలను ఎలా సంరక్షించుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోక ముత్యాలమ్మ, ఏడి వెంకట రమన్, పశు వైద్యాధికారులు శ్రీకాంత్, నాగబాబు ,పశువైద్య సహాయకులు, గోపాల మిత్రులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య కోసం 874 మంది విద్యార్థులు ఎంపిక..

**కొత్తచెరువు మార్చి 30 ప్రభాతవార్త.**

RTE 12 (1) c ప్రకారం 2026 27 విద్యా సంవత్సరానికి శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకటో తరగతి అడ్మిషన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు లు 874 విద్యార్థిని విద్యార్థులను మొదటి జాబితాను ఎంపిక చేయడం జరిగిందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు లో అర్హులైన 874 మంది విద్యార్థుల ను ప్రవేటు పాఠశాలలలో ఉచిత విద్య కోసం ఎంపిక చేయడం జరిగింది సెలెక్ట్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 7వ తేదీ లోపల అవసరమైన ధ్రువపత్రాలు సంబంధిత పాఠశాలలకు తీసుకువెళ్లాలని కోరారు సెలెక్ట్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో సూచించారు

## "మన ఊరుమన జెండా"మహా ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలి:హరీష్ బాబు

**తాడిమర్రి మార్చి 30 (ప్రభాతవార్త)**



"మన ఊరుమన జెండా" కార్యక్రమంలో మాట్లాడుతున్న హరీష్ బాబు

"మన ఊరుమన జెండా" కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల నుండి బీజేపీ నీ బలోపేతం చేయాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పిలువునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో "మన ఊరుమన జెండా" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు .ఈ సమావేశానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు అధ్యక్షత వహించగా మండల, గ్రామ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని బిజెపి ప్రతి కార్యకర్త గ్రామాల్లో పార్టీ బలం పెంచడంతో పాటు యువత, మహిళలు, రైతులను పెద్దఎత్తున పార్టీ వైపు ఆకర్షించాలని తెలిపారు. ప్రతి బిజెపి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేస్తే ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేష్, బిజెపి మండల అధ్యక్షులు రామ్మోహన్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు చెంచుగొల్ల రామాంజనేయులు, ఎస్సీ పోతలయ్య,గొంగటి రమేష్,చంద్రబాబు నాయుడు, గోనుగుంట్ల వెంకట్ నాయుడు ఆర్వేటి గంగాధర్, దాసరి రామాంజనేయులు, రాజశేఖర్ నాయుడు, నరేష్, తొట్టి పెద్దయ్య, నాగేంద్ర, సీనయ్య, ప్రసాద్, రవీంద్ర, సూరితదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకులు

**డి.హిరేహాళ్ మార్చి 30 ప్రభాతావార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులు

డి.హీరేహాల్ మండలం కనుకుప్ప గేట్ సమీపం లో సోమవారం రోడ్డు జరిగింది. ఈ ఘటనలో రైతు సునీల్ కుమార్ బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగ రుషివేంద్ర చికిత్స పొందుతున్నట్లు ఎస్. ఐ. గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. బళ్లారి వైపు నుండి రాంపూర్ వైపు వెళుతున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి కల్వర్టును డీకొట్టడంతో మోటారుసైకిల్ వెళ్తున్న ఇద్దరు తీవ్ర గాయపడ్డారు. గాయపడ్డ బాధితులను చికిత్స కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని బహుధితులు ఇద్దరు పొలకాలమూరు తాలూక పుక్కుర్తి గ్రామమని వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నట్లు ఎస్. ఐ. చెప్పారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నట్లు ఎస్. ఐ.వివరించారు.

## ఘనంగా జడ్పిటిసి డిసి అశోక్ జన్మదిన వేడుకలు

**సోమందేపల్లి మార్చి 30 ప్రభాతవార్త**



కేక్ కట్ చేసి డిసి అశోక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

మండల కేంద్రంలోని స్థానిక వీవర్ పట్టు చీరల వ్యాపారవేత్త మండలం వైయస్సార్ పార్టీ జడ్పిటిసి డిసి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి సోమవారం వారి వ్యాపారం పవర్ లూమ్స్ ఫ్యాక్టరీ నందు ఉదయం నుంచి పలువురా అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా తమకు ప్రత్యక్షంగా పరోక్షంగా వాట్స్ అప్ ఫేస్బుక్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. అభిమానులతో పాటు పాత్రికేయులు సుధీర్ రెడ్డి మహేష్ యాదవ్ మనోహర్ తదితరులు ఉన్నారు.

## పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**పెనుకొండ మార్చి 30 ప్రభాతవార్త**



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల కోసం 0303 2026వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వగా 16032026వ తేదీ వరకు నామినేషన్లు, 17032026 వ తేదీ స్క్రుటిని, 18032026 నామినేషన్ల ఉపసంహారణ, 19032026 పోటీదారుల ప్రకటన అనంతరం 27032026 ఎన్నికల తేదీ ఉండగా నామినేషన్లు వేసిన వారికి పోటీగా ఎవ్వరు నామినేషన్ వేయకపోవడంతో నామినేషన్ల వేసిన వారిని 2026 27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామని, ఈ బార్ అసోసియేషన్ 202627 సంవత్సరం వరకు కొనసాగుతుందని క్రిందకనపరిచిన వారిని బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులుగా ప్రకటించామని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్గా వ్యవహరించిన సి.నరేంద్రరెడ్డి, బి.శ్రీరాములు తెలిపారు. పై తెలిపిన వ్యవహారలాన్ని బార్ కౌన్సిల్ అఫ్ ఆంధ్రప్రదేశ్, ప్రకటించిన ఎలక్షన్ నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారమే నిర్వహించినట్లు ఈ ఎలక్షన్లలో మహిళ న్యాయవాదులకు 33 పైచిలుకు భాగస్వామ్యం కల్పించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రెసిడెంట్ గా వై.లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గా బి.మోహన్ నాయక్, కార్యదర్శిగా ఎస్.విశ్వనాథ్ నాయక్, జాయింట్ సెక్రటరీగా వై.సి.అశ్వర్థనారాయణ, ట్రెజరర్ గా కే.కోమల, లైబ్రరీ సెక్రటరీగా వై.ప్రత్యుష స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా మొహమ్మద్ రాఫీ, కార్యవర్గ సభ్యులుగా సి.ఆర్.నాగార్జున, జి.దయానంద రెడ్డి, వి.దర్మేంద్ర రెడ్డి, ఎం.నాగేశ్వరి, బి.కృష్ణమూర్తి, ఆర్.ఆశలత, పి.సాయిప్రేమ ఎన్నికైనట్లు ప్రకటించామని తెలిపారు, నూతనంగా ఏర్పడిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పెనుకొండ సీనియర్ న్యాయవాదులు మరియు జూనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల సహాయక సంఘం సభ్యులు, మిత్రులు, అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన పెనుకొండ న్యాయవాదుల బార్ సోసియేషన్ అధ్యక్షులు వై.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ న్యాయవాదులకు వృత్తి పరంగా ఎటువంటి సమస్యలు ఎదురైన నేను ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని, న్యాయవాదుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. న్యాయవాదుల బార్ సోసియేషన్ కు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు గాను నూతన కార్యవర్గం తరఫున ప్రతిఒక్క న్యాయవాదికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏ.ఐ. హాకాథాన్‌లో గేట్స్ విద్యార్థుల ప్రతిభ - అభినందించిన జిల్లా ఎస్పి జగదీష్

**గుత్తి, మార్చి 30 ప్రభాతవార్త**




విద్యార్థులు బహుమతులు అందుకుంటున్న దృశ్యం

పోలీస్‌శాఖ విభాగంలో కాలానుగుణంగా ఎదురవుతున్న సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్‌శాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పరిష్కారాలు కనుగొనేందుకు జిల్లా పోలీస్‌శాఖ నిర్వహించిన హాకాథాన్‌లో గేట్స్ విద్యార్థులు తమ సత్తా చాటారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులతో పాటు నిపుణులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అయితే గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని పొందారు. విజయం సాధించిన విద్యార్థులు సాయిరేవంత్, సందీప్, రాకేష్‌లకు జిల్లా ఎస్పి జగదీష్ 5 వేల రూపాయల నగదు బహుమతి అందచేసి వారిని అభినందించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## అర్ధాంతరంగా వాయిదా పడ్డ లక్ష్మినరసింహస్వామి హుండీ లెక్కింపు

**-మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామన్నా ఈవో**

**ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో సోమవారం జరుగాల్సి శ్రీవారి శాశ్విత హుండీల లెక్కింపు, కలగలుపు బియ్యం బేడలు విక్రయించుకునే హక్కుకై బహిరంగ వేలం అర్ధాంతరంగా వాయిదా పడ్డాయి. కొన్ని అనివార్య కారణాలవద్ద హుండీ లెక్కింపుతోపాటు వేలాన్ని వాయిదా వేశామని మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్డీటీ సంస్థ FCRA రెన్యూవల్‌కు కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేనికి గిరిజనుల ఘన సన్మానం

**కళ్యాణదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త:**



గజమాల, పూల కిరీటంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును సన్మానిస్తున్న గిరిజనులు

అనంతపురం జిల్లా ప్రజలకు వరప్రదాయనిగా నిలిచిన ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ (నీదిళితి) రెన్యూవల్ సాధించేందుకు కృషి చేసిన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును బంజారా గిరిజనులు ఘనంగా సన్మానించారు. హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాలు మరియు బంజారా సమాజానికి విద్య, వైద్యం, గృహనిర్మాణ రంగాల్లో సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధుల ప్రవాహం నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో, సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేకంగా కృషి చేశారు. స్థానిక జిల్లా ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లతో కలిసి ఆర్డీటీ ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వానికి వివరించి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలసి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ కోసం ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో బంజారా గిరిజనులు, మహిళలు సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యేకు గజమాలలు వేసి, పూల కిరీటం ధరింపజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ ధనుంజయ నాయక్, ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు వాలే నాయక్, ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, చంద్రా నాయక్, షేక్యా నాయక్, నాథే నాయక్, వెంకటేష్ నాయక్, రవి నాయక్, నాగరాజు నాయక్, బాబు నాయక్, సోమ్లా నాయక్, రాము నాయక్, తిమ్మ నాయక్, వెంకటాంపల్లి రమేష్ నాయక్ తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఆర్డిటి పునరుద్ధరణ విజయోత్సవ ర్యాలీ

**కళ్యాణదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త:**

ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ (నీదిళితి) అనుమతులు పునరుద్ధరించబడిన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ కళ్యాణదుర్గంలో ఉత్సాహంగా జరిగింది. వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యారు. ర్యాలీకి ముందు పట్టణ సమీపంలోని శ్రీ అక్కమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైసీపీ జెండాలు చేతపట్టి నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీగా సాగారు. ర్యాలీ మార్గమంతా కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతుల పునరుద్ధరణ కోసం వివిధ దశల్లో నిర్వహించిన పాదయాత్రలు, మోటార్‌సైకిల్ ర్యాలీలు, పోస్టుకార్డు ఉద్యమం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని కార్యకర్తలు ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ర్యాలీ చివరగా ఆర్డిటి ఆసుపత్రి వద్దకు చేరుకుని, సంస్థ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజ, ఎమ్మెల్సీ బోయ గంగమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొడగట్ట నారాయణ, రాష్ట్ర నాయకులు ముల్కనూరు హనుమంతరాయుడు, బోయ తిప్పేస్వామి, నారాయణపురం వెంకటేశులు మరియు వివిధ మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ భారత కరాటేపోటీలలో ఘనవిజయం సాధించిన ధర్మవరం విద్యార్థులు...!

**ధర్మవరం,మార్చి30,ప్రభాతవార్త**



బహుమతులు చూపుతున్న కరాటే విద్యార్థులు.

అనంతపురంలో జరిగిన దక్షిణ భారత స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో అద్భుతమైన విజయాన్ని సాధించారు. తమిళనాడు సో క్యోకుషిన్ (చిన్నూన్ అసోసియేషన్) కు అనుబంధంగా ఉన్న సిరిపి వెంకటేష్ కరాటే అకాడమీ విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పోటీలలో మొత్తం 20 పతకాలు సాధించి ధర్మవరం పేరును నిలబెట్టారు. 6 బంగారు పతకాలు, వేదశ్రీ (8), బి. హేమంత్ (6), పునీత్, ప్రణవి, శశాంక్, లోకేశ్ తమ విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించారు. 8 వెండి పతకాలు, లాస్య, వేదశ్రీ, సోను, వరుణ్, ఉజ్వల్, కుశాల్, వంశీకృష్ణ, చందన ద్వితీయ స్థానాల్లో నిలిచి రజత పతకాలు సాధించారు. 6 కాంస్య పతకాలు, ఆదిత్య, వంశీకృష్ణ, భరత్, బాంధవ్య, మోక్ష ప్రియ, బి. హేమంత్ కుమార్ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత మరియు నిరంతర సాధనతోనే ఈ విజయం సాధ్యమైందని అకాడమీ నిర్వాహకులు తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు పట్టణ ప్రజలు.

## చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**పావగడ, మార్చి 30 ప్రభాతవార్త**



చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన వ్యక్తి

పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొమ్మతనహళ్లి రోడ్డులోని డ్రిప్ ఫ్యాక్టరీ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మృతునికి 25 నుంచి 30 సంవత్సరములలోపు వయసు ఉంటుందని కోలు ముఖం కలిగి ఉంటుందని 5.2 అడుగుల ఎత్తు ఉంటాడని పోలీసులు తెలిపారు. స్థలానికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ చేరుకొని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## భర్తతో గొడవపడిన భార్య...! గొంతు, చేయి కోసుకుని ఆత్మహత్యకు యత్నం...!

**ధర్మవరం,మార్చి30, ప్రభాతవార్త**



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వివాహిత పావని

భర్తతో గొడవపడి భార్య గొంతు, చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ధర్మవరం పట్టణంలో సోమవారం రాత్రి 10గంటల సమయంలో జరిగింది. వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని గీతానగర్ కు చెందిన బేల్దారి ఏడుకొండలు భార్య పావని భర్తతో గొడవపడి కత్తితో గొంతు, చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోర్టుకు మరొకమారు బాంబు బెదిరింపు..!

**-జిల్లా కోర్టు సూచనలతో సర్వత్రా అప్రమత్తత**

**-కుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ, సిబ్బంది**



తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బంది

**ఉరవకొండ, మార్చి 30 ప్రభాతవార్త**

కోర్టుకు సోమవారం మరొకమారు బాంబు బెదిరింపులు రావడంతో సర్వత్రా అప్రమత్తత కనిపించింది. ఉదయం రోజూ తరహాలో కోర్టు కార్యకలాపాలు మొదలైన కొద్ది సేపటికే జిల్లా కోర్టు నుండి బాంబు బెదిరింపు ఈ-మెయిల్‌కు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని సూచనలు అందడంతో జడ్జీ డి.దుర్గాకళ్యాణి, అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది కార్యకలాపాలను ఎక్కడికక్కడ నిలిపివేసి కోర్టుహాల్ నుండి బయటకు వచ్చేశారు. కోర్టులో మధ్యాన్నం 1 గంటకు 5 బాంబులు పేలబోతున్నాయని ఈ-మెయిల్ బెదిరింపులతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అడ్వకేట్లు, కోర్టు పనిమీద వచ్చిన సామాన్యులను కోర్టు సిబ్బంది కోర్టు ఆవరణం నుండి హడావుడిగా బయటకు పంపివేశారు. ఈక్రమంలోనే సమాచారం అందుకున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందికి కోర్టుకు చేరుకొని కొద్దిసేపు కోర్టు లోపల, బయట తనిఖీ నిర్వహించారు. అయితే ఎక్కడా బాంబుల ఆనవాళ్ళు కనబడలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాన్నం తరువాత కోర్టులో యధావిధిగా కోర్టు కార్యకలపాలు, కేసుల విచారణ కొనసాగింది. కాగా జిల్లా కోర్టుకు వచ్చిన బాంబు బెదిరింపు ఈ-మెయిల్ ఈసారి తెలుగులో రావడం విశేషం. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా బాంబు బెదిరింపులకు పాల్పడుతున్న శ్రీనివాస్ లూయిస్ అనే వ్యక్తిని కర్నాటకలోని మైసూరులో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. అతను స్కూళ్లు, హైకోర్టులు, ప్రభుత్వ భవనాల్లో బాంబులు పెట్టినట్లు 1,100కు పైగా బెదిరింపు ఈ-మెయిల్స్ పంపాడని సమాచారం. అతను పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన నిరుద్యోగి అని మానసికంగా ఇబ్బంది పడుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిసింది.

## రాయదుర్గం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కనేకల్ ఎం. హనుమంత్ రెడ్డి ఘన విజయం

**కనేకల్ మార్చి 30 ప్రభాతవార్త**

రాయదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కనేకల్ ఎం. హనుమంత్ రెడ్డి ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థిపై 17 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ప్రారంభం నుంచే కనేకల్ ఎం. హనుమంత్ రెడ్డి ఆధిక్యంలో కొనసాగుతూ చివరకు స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు. విజయం అనంతరం మాట్లాడిన హనుమంత్ రెడ్డి, తనపై విశ్వాసం ఉంచిన బార్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, మరియు బార్ అసోసియేషన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు, మద్దతుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్‌లో నూతన నాయకత్వంతో మరింత పురోగతి సాధించాలనే ఆశాభావాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

## వాహన ఫైనాన్స్ కంపెనీలు చెక్కుల దుర్వినియోగంపై అవగాహన

**- హైకోర్టు అడ్వకేట్/ లీగల్ అడ్వైజర్ సుభాన్**

**అనంతపురం కల్చరల్, మార్చి 30 ప్రభాతవార్త**



హైకోర్టు అడ్వకేట్/ లీగల్ అడ్వైజర్ సుభాన్

వాహన ఫైనాన్స్ కంపెనీలు చెక్కులను దుర్వినియోగం చేయడం, ముఖ్యంగా సంతకం చేసిన ఖాళీ "సెక్యూరిటీ" చెక్కులు భారతదేశంలో ఒక సాధారణ సమస్య, ఇది తరచుగా చట్టవిరుద్ధమైన 138 వి। చట్టం కేసులు (చెక్కు బౌన్స్) లేదా అనధికార తగ్గింపులకు దారితీస్తుంది. రుణదాతలకు బకాయిలను తిరిగి పొందడానికి చట్టపరమైన హక్కులు ఉన్నప్పటికీ, వారు తప్పనిసరిగా స్థిరపడిన చట్టపరమైన విధానాలను అనుసరించాలి. భారతీయ కేసు చట్టాల ఆధారంగా దుర్వినియోగం, మీ హక్కులు మరియు చట్టపరమైన పరిష్కారాల వివరణ ఇక్కడ ఉంది.

**చెక్కుల దుర్వినియోగం యొక్క సాధారణ రూపాలు అన్యాయమైన మొత్తాలను పూరించడం:** బకాయిఉన్న రుణ బాధ్యతను మించిన మొత్తాలను పూరించడానికి ఖాళీ సంతకం చేసిన భద్రతా చెక్కును ఉపయోగించడం.

**రుణ పరిష్కారం తర్వాత దుర్వినియోగం:** రుణం పూర్తిగా తిరిగి చెల్లించిన తర్వాత లేదా పరిష్కారంకుదిరిన తర్వాతకూడా భద్రతాచెక్కును సమర్పించడం.

**ఏకకాలిక చర్య:** వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం మరియు చెక్కును అగౌరవపరచడం, ఇది కొన్నిసార్లు రెట్టింపు రికవరీకి సమానం.

చట్టపరమైన స్థానం,మీ హక్కులు బలవంతంగా ఆస్తిని స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధం: సుప్రీంకోర్టు తీర్పులు "గూండాలు" లేదా కండల మనుషులను ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఉపయోగించడాన్ని నిషేధిస్తాయి. ఈ ప్రక్రియ చట్టపరమైన విధానాలను అనుసరించాలి (ఉదా. దావా వేయడం లేదా మధ్యవర్తిత్వం). సెక్యూరిటీ చెక్కు VS.

**చెల్లింపు చెక్కు:** సెక్యూరిటీ చెక్కు అనేది తక్షణ చెల్లింపు కోసం కాదు, పూచీకత్తు కోసం. రుణగ్రహీత వాయిదా చెల్లించడంలో విఫలమైతే మాత్రమే దానిని సమర్పించాలి, కేవలం ఇష్టానుసారం కాదు.

**సేవలో లోపం:** వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం ఖాళీ చెక్కును దుర్వినియోగం చేయడం ఆర్థిక సేవలో లోపంగా పరిగణించబడుతుంది.

**ఆక్ట్ 1881 NIA సెక్షన్ 138 కేసులను తిప్పికొట్టడం:** వారు సెక్షన్ 138 కేసును దాఖలు చేస్తే, ఆ చెక్కు భద్రతా చెక్కు అని మరియు చెల్లుబాటు అయ్యే, తక్షణ బాధ్యత కోసం జారీ చేయబడిన చెక్కు కాదని నిరూపించడం ద్వారా మీరు దానిని సమర్థించుకోవాలి (సెక్షన్ 139 వి। చట్టం).

**లైసెన్స్ లేని రుణదాతలు:** కొన్ని NBFCలు లేదా ఫైనాన్స్ కంపెనీలు సరైన లైసెన్సింగ్ లేకుండా పనిచేస్తాయి లేదా చట్టవిరుద్ధమైన, ప్రామాణికం కాని విధానాలను అనుసరిస్తాయి. మెస్సర్స్. మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ VS నిఖిల్ సంజయ్ గంగాధర్ (2024): ఫైనాన్స్ కంపెనీలు, చెక్కుల జారీకిసంబంధించిన వివాదాలకు సంబంధించినది. దుర్వినియోగాన్ని నివారించడానికి ఉత్తమ పద్ధతులు భద్రతా తనిఖీలపై ఎల్లప్పుడూ "భద్రత కోసం మాత్రమే" అని రాయండి. చెల్లింపుదారుడి చెక్కులు సరైన సంస్థకు జమ అయ్యాయని నిర్ధారించుకోవడానికి ఖాతాదారుని చెక్కులను ఉపయోగించండి. ఫైనాన్స్ కంపెనీకి ఇచ్చిన ఏవైనా సెక్యూరిటీ చెక్కులకు వ్రాతపూర్వక రసీదును అభ్యర్థించండి. "నోడ్యూ సర్టిఫికేట్" పొందండి మరియు లోన్ తిరిగి చెల్లించిన తర్వాత అన్ని సెక్యూరిటీ చెక్కులను తిరిగి తీసుకోండి.

## పదవ తరగతి పరీక్ష కేద్రాన్ని తనిఖీ నిర్వహించిన డైప్యూటీ డిఈఓ

**బ్రహ్మసముద్రం మార్చ్ 30 ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు రెండు సెంటర్లలో పదవతరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా పరీక్షకేంద్రాలను దీప్యూటీ డి ఈ ఓ శ్రీ నివాసరావు అక్కస్మికంగా తనికి నిర్వహించడం జరిగింది. రెండు సెంటర్లలో 384మంది విద్యార్థులకు గాను, 380మంది విద్యార్థులు పరీక్షలకు హాజారయ్యారు. నలుగురు విద్యార్థులు గై రు హాజారు అయినట్టు మండల విద్యాధికారి ఓబుళపతి తెలియ చేసారు.

03ATP30_03ATP30.qxd 30-03-2026 PM 11:14 Page 1



# పేదల సొంతింటి కల సాకారం

**- హర్షం వ్యక్తం చేస్తున్న ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో లబ్ధిదారులు**

**- లబ్ధిదారులు తమకు అందచేసిన టిడ్కో ఇళ్లలో నివసించాలి: అధికారులు, నాయకులు.**





**ఎన్టీఆర్ నూతన గృహాలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు.**

అనంతపురము రూరల్, మార్చి 30 ప్రభాతవార్త

పేదల సొంతింటి కల సాకారం చేసి మండల పరిధిలో ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో వారి ద్వారా చేపట్టబడిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం లబ్ధిదారులకు ఒక గొప్ప వరం మరియు శుభదినం అని, పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అధికారులు, నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2.50 లక్షల టిడ్కో గృహాలను తిరుపతి జిల్లా నాయుడుపేట నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో మన అనంతపురము మంజూరైన సుమారు 5403 గృహాలలో అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో మొదటి ఫేజ్ లబ్ధిదారులకు తాళాలు అందచేసి గృహ ప్రవేశాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామం లో గల లేఔట్లో ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో వారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమములోలబ్ధిదారులతో కలిసి అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో సామూహిక గృహ ప్రవేశాలను చేయడం జరిగిందని,లబ్ధిదారులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, డి ఈ శ్రీమాన్ నారాయణ, ఎంపిడిఓ దివాకర్, ఏ ఏ సంపత్కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారిమల్లికార్జున వర్క్ ఇన్స్పెక్టర్ మురళి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామ కిషోర్ మండల క్లస్టర్ ఇంచార్జి రాగే మురళి, సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దన్న పూల భోగి రెడ్డి బాలకృష్ణ తిరుపాలు లు రమేష్ ఆదినారాయణ నారాయణస్వామి రమేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్సి, ఐఆర్ సాధనకై ఏప్రిల్ 1న చేస్తున్న నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**- యుటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య**

అనంతపురం న్యూటౌన్, మార్చి 30 ప్రభాతవార్త





**మాట్లాడుతున్న యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**

పి.ఆర్సి, ఐఆర్ సాధనకై ఏప్రిల్ 1న చేస్తున్న నిరాహార దీక్షను జయప్రదం చేయండని యుటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్యలు సోమవారం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లో యుటిఎఫ్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మాట్లాడుతూ..గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల సమయంలో ఇప్పటి ముఖ్యమంత్రి మీకు మెరుగైన పి.ఆర్సి ఇస్తానని పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాదాపు 30 నెలలు పైబడిఅవుతున్న ఇప్పటికీ ఆర్థిక భారం లేని 12వ పిఆర్సి కమిటీని ప్రకటించకపోవడం అలాగే ఐఆర్ 29 ఇవ్వకపోవడం ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయులలో తీవ్ర అసంతృప్తి, ఆవేదనకు గురిచేసిందన్నారు. అనంతరం ప్రధాన కార్య దర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబెర్ రమణయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట రామరెడ్డి, సహ అధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ, కోశాధికారి రాఘవేంద్ర జిల్లా కార్యదర్శులు అర్జున్, రవికుమార్ ప్రమీల, సంజీవులు శేఖర్, రాముడు, సుబ్బరాయుడు, చంద్రమోహన్, రామాంజనేయులు, ఓబులేషు, ఆడిట్ కమిటీ మెంబర్ గంగాధర్, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేసి స్నాతకోత్సవాన్ని జయప్రదం చేద్దాం

- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు



**సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు**

అనంతపురం సిటీ, మార్చి 30 ప్రభాతవార్త

అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి స్నాతకోత్సవాన్ని విజయవంతం చేద్దామని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ కాన్ఫరెన్స్ హాల్‌లో విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి ఏప్రిల్ 6న జరగనున్న 15వ స్నాతకోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ అయిన అబ్దుల్ నజీర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లు రానున్నారన్నారు. ఎలాంటి లోటుపాట్లులేకుండా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని సజావుగా జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో పలువురు డైరెక్టర్లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులను చేర్చుకోకపోతే చర్యలు తప్పవు

**- జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్చరిక**

అనంతపురం న్యూటౌన్, మార్చి 30 ప్రభాతవార్త

జిల్లాలోని కొన్నిప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలుప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) పూర్తి కాకముందే తదుపరి విద్యా సంవత్సరం కోసం అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించినట్లు, ఆర్‌టిఈ-2009 12(ఐ) సీటు వచ్చిన విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోకపోవడం గురించి జిల్లా విద్యాశాఖ దృష్టికి వచ్చిందని, ఈ రకమైన చర్యలు విద్యాశాఖ నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని తెలియజేశారు. 2025-26 విద్యా సంవత్సరం ఇంకా పూర్తికాకముందే, 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధం. ఎటువంటి బహిరంగ ప్రకటనలు లేదా ప్రమోషన్లు చేయకూడదు. కొంత మంది ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు విద్యా సంస్థల నుంచి డబ్బులు తీసుకుని, క్షేత్రస్థాయిలో ఉన్న వసతులను పరిశీలించకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు, ఆర్‌టిఇ-2009 12(ఐ) సీటు క్రింద వచ్చిన విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యము చేర్చుకోకపోవడం మా దృష్టికి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చే ఎయిడెడ్ ప్రమోషన్లను చూసి మోసపోవద్దు. అలాగే పాఠశాల వేళలను కచ్చితంగా అమలు చేయాలి, నిబంధనలు ఉల్లంఘించే విద్యా సంస్థలపై ఫిర్యాదులు ఉంటే వెంటనే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని, నిబంధనలను అతిక్రమిస్తే పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు తెలియజేశారు.

# పేదరిక నిర్మూలన దిశగా చేపట్టిన పి4 కార్యక్రమం దేశానికే ఆదర్శం

**-ఏడాది పూర్తి సందర్భంగా మార్గదర్శులకు ఘన సత్కారం**

**- విరివిగా మార్గదర్శులు ముందుకు రావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు**





**బంగారు కుటుంబాల మార్గదర్శులతో ముఖాముఖి మాట్లాడిస్తూ, ఎస్ఈ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, మార్చి 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, నిస్సాహాయకులు అశ్రయం కల్పించి ఆదుకోవడం కోసం అమలు చేసిన పి4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పి4 అమలు చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కమిషనర్ ఎం.జస్వంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బంగారు కుటుంబాల మార్గదర్శులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారిని ముందుకు నడిపించేందుకు అమలు చేసిన పి4 కార్యక్రమానికి ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంధ సంస్థలు భాగస్వాములై మరింత ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తన కుమార్తె దగ్గుపాటి అశ్రిత 25 కుటుంబాలను దత్తత తీసుకుందని, అలాగే నగరపాలకసంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్ 150 కుటుంబాలను, టిపిఓ ఓంకార్‌రెడ్డి 99 కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయమంటూ వారికి శాలువలను కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ పి4లో భాగంగా రూ.15లక్షల వ్యయంతో 250 సైకిళ్లను పేద విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖాముఖి అందిస్తున్న సహాయ సహకారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, డైరెక్టర్లు పి.ఎల్.ఎన్.మూర్తి, పరమేష్, కడియాల కొండన్న, బెస్ట్ పవన్‌కుమార్, నాయకులు సాకే లక్ష్మీనరసింహా, గోళ్ల సుధాకర్ నాయుడు, కూరగాయల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో ఒక్కరికైనా ఇళ్లు ఇచ్చారా..

**-ఆరు నెలల్లో పెండింగ్ గృహాలను పూర్తి చేస్తాం**

**-పిఎంఏవై లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతుల పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, అధికారులు**

అనంతపురం మార్చి30 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో ఒక్కరికైనా ఇళ్లు నిర్మించి ఇచ్చారా.. అంటే వైఎస్ఆర్‌సిని నిలదీస్తూ, ప్రస్తుత పెండింగ్‌లో వున్న గృహాలను ఆరు నెలల్లో పూర్తి చేసి లబ్ధిదారులు అందజేస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పిఎంఏవై కింద 657 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతుల పత్రాలను నగర కమిషనర్ ఎం.జస్వంత రావు, హౌసింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఇది ఒక చరిత్రాత్మకమైన రోజుగా అభివర్ణిస్తూ రెండున్న లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్లుపూర్తి చేసి సిఎం చేతుల మీదుగా ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో తెలుగుదేశంపార్టీ ఇచ్చిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పక్కన పెట్టేస్తూ పట్టాలను వారి కార్యకర్తలుకు అందజేసిందని ఆయన విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం నగరంలో 2600 టిడ్కో ఇళ్లు, ఆలమూరు లేఔట్‌లో5వేలు, కొడిమిలోమరో వెయ్యి ఇళ్లు పెండింగ్ వున్నాయని వాటిని ఆరు నెలల్లో పూర్తిచేసి అందజేస్తామన్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి రూ.50వేలు, రూ.25వేలు వరకు చెల్లించిన వారికి రెండు, మూడు రోజులో రూ.9కోట్లు వారి అకౌంట్లలో జమచేస్తామన్నారు. అర్హులు ఎవరైనా వుంటే దరఖాస్తు చేసుకుంటే ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

శింగనమల మార్చి 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం నేటికి 30వతేదీతో ఒక ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం (ఎంబికె 1020 స్వర్ణ ఆంధ్ర 2047)లో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తహసిల్దార్ శేషారెడ్డి. ఎంపీడీఓ భాస్కర్. టిడిపి మండల కన్వీనర్ మారుతి నాయుడు. రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం నుంచి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న పీ4 కార్యక్రమంను వర్చువల్ విధానంలో లైవ్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ మాట్లాడుతూ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం అమలుతో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు పడుతున్నా యన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అమలువుతున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రారంభమైన ఈ పథకం, గత ఏడాది కాలంలో గణనీయమైన ప్రగతిని సాధించిందన్నారు. ఇందులో కార్పొరేట్ కంపెనీలతో పాటు, వ్యక్తిగతంగా వందల సంఖ్యలో కుటుంబాలను దత్తత తీసుకున్న దాతలు కూడా ఉన్నారన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం అందించే పథకం మాత్రమే కాదు, పేద కుటుంబాలలోని వ్యక్తులకు ప్రత్యేక నైపుణ్యాలనునేర్పించి, వారు నెలకు 10,000 నుండి 15,000 వరకు స్వయంగా సంపాదించుకునేలా తీర్చిదిద్దుతున్నారన్నారు. బంగారు కుటుంబం అనేది ఒక స్వచ్ఛంద ఉద్యమం అని, సమాజంలో ఎవరూ పేదరికంలో ఉండకూడదనే ముఖ్యమంత్రి స్ఫూర్తిని అర్థం చేసుకుని, మరిన్ని పరిశ్రమలు మరియు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మిగిలిన కుటుంబాలను కూడా దత్తత తీసుకోవాలి" అని సూచించారు. అనంతరం మార్గదర్శులు సప్తగిరి చాంబర్ మేనేజర్ అనీఫ్, రవికాంత్ రమణ. ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ రమేష్ బాబు. బంగారు కుటుంబాలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తదితరులు సత్కరించారు.

# ఎస్సీల అభివృద్ధి జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యం

**- శింగనమల నియోజకవర్గం ఎస్సీల విస్తృతస్థాయి సమావేశం**

**- ఎస్సీల పై దాడులు పెరిగాయి : సుధాకర్‌బాబు**



**సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త డా॥ శైలజనాథ్**

బుక్కరాయసముద్రం మార్చి 30 ప్రభాతవార్త

ఎస్సీల అభివృద్ధి ఒక్క జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యం అవుతుందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు, జిల్లా అధ్యక్షుడు అనంతవెంకటరామిరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొన్నూరు కనకరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, మిద్దెకుళ్ళాయప్ప అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం ఎస్సీ వర్గాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మాజీ మంత్రి నియోజకవర్గం సమన్వయకర్త డా. సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా దివంగతనేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాఖర్‌బాబు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎస్సీల పై దాడులు పెరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఎస్సీల పై అక్రమకేసులు నమోదుచేస్తు ప్రజలను వేదిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గాలంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో ఓటు రూపంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి దే నన్నారు. రాష్ట్రంలో ఎస్సీ మహిళల పై దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. ఎస్సీలను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎస్సీ నాయకులు వెంటనే రాజీనామ చేయాలన్నారు. విజయవాడలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే కనీసం అధికారం వచ్చినప్పటి నుండి చంద్రబాబునాయుడు అంబేద్కర్ విగ్రహానికి కూడ నివాళుఉ అర్పించ లేదని విమర్శించారు. సామాజిక న్యాయంకోసం జగన్మోహన్‌రెడ్డి పాలన అవసర మని అనంతవెంకటరామిరెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి జగన్‌పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. విద్యా, వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి, అని మాజీ మంత్రి శైలజనాథ్ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమానికి కృషిచేసిన ఏకకై నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి, అని కొనియాడారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో విద్యా వైద్యా రంగాలకు పెద్దపీటవేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ఎస్సీలకు శక్తి ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కనకరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గంలోని మండలాల పార్టీ అధ్యక్షులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, వివిధవిభాగాల జిల్లా, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మదన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఐ ఆసుపత్రిలో

# ముగిసిన జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరం



**జర్నలిస్టులకు కంటిపరిచిన నిర్వహిస్తున్న డాక్టర్ మధుమోహన్ రెడ్డి.. చిత్రంలో మచ్చ రామలింగారెడ్డి**

అనంతపురం కల్చరల్, మార్చి 30 ప్రభాతవార్త

వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని నిర్లక్ష్యంగా ఉండకూడదని అని ప్రమాదకరమని జర్నలిస్టుల సంక్షేమము, అభివృద్ధి, ఆరోగ్యమే లక్ష్యంగా రాబోవు రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మరింతగా పనిచేస్తుందని జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ముందుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న వర్కింగ్ జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు సమావేశం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రిలో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొని జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లాలో జర్నలిస్టులకు కంటి పరీక్షలు నిర్వహించడం విశేషం అన్నారు. ఈ విషయంలో ట్రస్ట్ ముక్కలు రవికాంతరమణ సహకారంతో డాక్టర్ మధు మోహన్ రెడ్డి నేతృత్వంలో కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. డాక్టర్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం మా హాస్పిటల్ లో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో షాకీర్ బాలు కుల్లాయి స్వామి, సాయి, నాని, రఘు, వెంకట్, శంకర్, శ్రీనివాసులు, విజయ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు. రెండో రోజు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఉచిత కంటి శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

# ఎస్కేయు వైస్ ఛాన్సలర్‌ను కలిసిన టిడిపి నాయకులు



**వీసీని సన్మానిస్తున్న టిడిపి నాయకులు.**

అనంతపురం రూరల్, మార్చి 30 ప్రభాతవార్త

శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ వైస్ వైస్ ఛాన్సర్ జ్యోతి కుమార్ ని ఆయన చాంబర్లో సోమవారం మర్యాదపూర్వకంగాకలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించిన టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ రూరల్ మండల క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సురేంద్ర నాయుడు పూల నాగరాజు ప్రవీణ్ గౌడ్, మనోహర్ ఎస్కేయూ ఉద్యోగులు చంద్రశేఖర్ నాయుడు, రమేష్, పనింద్ర పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య విగ్రహం ప్రతిష్టకు అనుమతించండి

అనంతపురం న్యూటౌన్, మార్చి 30 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ప్రతిష్టించడానికి అనుమతి ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలెక్టర్‌ను ఒక ప్రకటన ద్వారా కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రాల తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన దామోదరం సంజీవయ్య విగ్రహం అనంతపురం జిల్లా పరిషత్ ఆవరణం ముందు పెట్టడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళిత మాల కులంలో జన్మించి నీతి, నిజాయితీగా రాజకీయాల్లో ఎదిగి జాతీయ స్థాయిలో ఎన్నో ఉన్నత పదవులు పొంది తెలుగు ఉమ్మడి రాష్ట్రాలకు తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి అన్నారు. కావున అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు మనోజ్‌కుమార్, రమాదేవి, అజయ్‌కుమార్, దాసరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్**

అనంతపురం కలెక్టరేట్ మార్చి 30 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, పద్మావతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిసిఓ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఎల్డియం నరేష్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంత ఆణిముత్యం దూలం రంజిత్ కుమార్

**- సబ్ జూనియర్ నేషనల్ త్రో బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన రంజిత్ కుమార్**

**- విద్యార్థి ని అభినందించిన తల్లిదండ్రులు, బంధులు. నాయకులు**





**విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు, తల్లిదండ్రులు,కుల బంధువులు**

అనంతపురం రూరల్,మార్చి 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గాండ్ల సంఘం మహిళా అధ్యక్షురాలు దూలం లలితమ్మ రామ్మోహన్ కుమారుడు దూలం రంజిత్ కుమార్ 29వ సబ్ జూనియర్ బాలుర నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడోవ బహుమతి స్థాధించి రాష్ట్రానికి, జిల్లాకు, అనంత రూరల్ మండలానికి, రాచానపల్లి పంచాయతీకి పేరు తీసుకురావడంతో జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు, టిడిపి నాయకులు రాయల్ మధు, రాచనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దెల మంజునాథ్, యాదవ సంఘం అధ్యక్షులు,టిడిపినాయకుడు బిల్లా నాగరాజు,విద్యార్థి తల్లిదండ్రులు లలితమ్మ రామ్మోహన్, సంఘం నాయకులు, బంధుమిత్రులు కాలనీ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం అనంతపురం జిల్లా అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ పరిధిలోని ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యనభ్యసించే దూలం రంజిత్ కుమార్ సబ్ జూనియర్ నేషనల్ త్రో బాల్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి, అటు తల్లిదండ్రులకు, ఇటు కోచ్ తోపాటు పాఠశాలకు ఎంతో పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి మరింత ప్రతిభ కనబరిచి ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. పోటీలు ముగించుకొని విచ్చేసిన విద్యార్థి రంజిత్ కుమార్ కు అనంతపురం రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ బిఎన్ఆర్ కాలనీలో తల్లిదండ్రులు లలితమ్మ రామ్మోహన్, టీడీపీ నాయకులు,బంధువులు ప్రతిభ కనిపించిన విద్యార్థికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సబ్ జూనియర్ నేషనల్ త్రో బాల్ పోటీల్లో ఏరా పాఠశాల విద్యార్థి దూలం రంజిత్ కుమార్ మూడోవ స్థానంలో విజయం సాధించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ మా తల్లిదండ్రులు,త్రో బాల్ కోచ్ ఎంతో ప్రోత్సాహం, పాఠశాల చైర్మన్ అరుణ్ కుమార్ రెడ్డి సహకారం ఎంత ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, ఆ క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని తెలియజేసి విద్యార్థినీ వారు అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల ఇంతటి ప్రతిభ కనపరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీని నాయకులు అంకె కుళ్లాయప్ప, రత్నమ్మ, అఖిల గాండ్ల సంఘం నాయకులు గవ్వల లక్ష్మీనారాయణ, పార్నపల్లి రవి, విజయలక్ష్మి, గంగాధర్, బంధుమిత్రులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్కే విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**- ఎస్కేయూ విసితో సమావేశమైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటప్ప**





**వెంకటప్పను సన్మానిస్తున్న ఎస్కేయూ ఎస్వీఆర్ జ్యోతికుమార్**

అనంతపురం సిటీ, మార్చి 30 ప్రభాతవార్త

ఎస్కేయూలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, ఉద్యోగులసమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఎస్కేయూ విసి ఎస్వీఆర్ జ్యోతి కుమార్‌ను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప సూచించారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప సోమవారం ఎస్కేయూ విసి ఎస్వీఆర్ జ్యోతికుమార్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్కేయు విద్యార్థుల స్కాలర్‌షిప్, హాస్టల్ వసతుల గురించి ఆరా తీశారు. అదే విధంగాయూనివర్సిటీలో పని చేస్తున్న మినిమం, టైమ్ స్కేల్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. వీటితోపాటు బ్యాక్‌లాగ్‌లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని విసిని ఆయన కోరారు. ఈ సందర్భంగా విసి జ్యోతి కుమార్ ఎస్టీ కమిషన్ సభ్యుడిని మెమెంటో, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రెక్టారు వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**


I, Anupama Megha (Old Name) W/o Gandluri Venkatesh Babu, Residing at D.No. 28-4-13, Vincent Ferrar Nagar, 7th Cross, Anantapur City & Anantapur Dist. A.P. 515 001, I have changed my Surname from ANUPAMA MEGHA (Old Name) to **ANUPAMA MANJUNATHA** (New Name) hence forth My Name being called as **ANUPAMA MANJUNATHA** for all purposes.

04ATP13_04ATP13.qxd 30-03-2026 PM 11:11 Page 1



# రైతుల పట్ల బాధ్యతగా పనిచేస్తాం

## - ఎమ్మెల్యే కాలవ సూచన



ట్రాన్స్ఫార్మర్ మంజూరు పత్రాన్ని రైతుకు అందిస్తున్న ఎమ్మెల్యే

**రాయదుర్గం మార్చి 30 ప్రభాతవార్త**

అదనపు వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు కోసం మన శ్రమ, రైతులపట్ల బాధ్యత, ప్రభుత్వ పెద్దల సహకారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రైతులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని 74 ఉడేగోళం టెక్స్ టైల్ పార్కు లో సోమవారం రైతులకు వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గ రైతాంగానికి సాగునీరు, తాగునీరు ఎంత ముఖ్యమో, నాణ్యమైన కరెంటు సరఫరా కూడా అంతే ముఖ్యమన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో లోవోల్టేజీ సమస్యతో మన రైతులు, సామాన్య ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో స్వయంగా చూశానన్నారు. ప్రధానంగా ట్రాన్స్ఫార్మర్ల కొరత కారణంగా లో వోల్టేజ్, విద్యుత్ అంతరాయాలతో రైతులు ఎంతగానో నష్టపోయారన్నారు. కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కోసం కళ్ళు కాయలు కాచేలా వేచి చూశారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మన రైతులు పడుతున్న ఇబ్బందులను పలుమార్లు ప్రభుత్వ పెద్దలకు విన్నవించానన్నారు. సాధారణ కోటా కింద మంజూరు అవుతున్న ట్రాన్స్ఫార్మర్లు సరిపోవడంలేదని, అదనంగా మరిన్ని మంజూరు చేయించుకోవాలని ఒక సంకల్పం తీసుకున్నానన్నారు. దీని కోసం కేవలం ఉత్తరాలు రాయడమే కాకుండా, స్వయంగా అమరావతిలో సంబంధిత అధికారుల వద్ద పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించానన్నారు. అలాగే విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు వివరించారు. పరిస్థితిని ఆయన అర్థం చేసుకొని ప్రాధాన్యత క్రమంలో మనకు అదనంగా 600 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించారన్నారు. ఈ రెండేళ్ల కాలంలోనే 1075 ట్రాన్స్ ఫార్మర్లు నియోజకవర్గానికి మంజూరయ్యాయన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో 1081 మాత్రమే ఇచ్చారన్నారు. అదనపు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరుతో పెండింగ్ లో ఉన్న కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఖిరైతు కళ్లల్లో ఆనందం చూడాలి, ప్రతి ఇంటికి నాణ్యమైన విద్యుత్ అందాలిఖి అన్నది ఆయన లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ట్రాన్స్ఫార్మర్ లు తీసుకురావడానికి ప్రయత్నం చేద్దామన్నారు. దానివల్ల కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులతో పాటు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇవ్వడానికి అవకాశం ఏర్పడుతుందని తెలియజేశారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు, మన శ్రమను పల్లెల్లో ప్రతి ఇంటికి వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, పురుషోత్తం, ఓబయ్య, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేదల అనారోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు అండ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త**

పేద ప్రజలు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమా న్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రతి అర్హత కలిగిన దరఖాస్తును ఆమోదిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రజావేదికలో నిర్వహించిన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు వ్యాఖ్యాతగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 38 మంది బాధితులకు సుమారు రూ.23.55 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన లబ్ధిదారులకు అందజేశారు. అలాగే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వం నేరుగా భరిస్తూ ప్రజలకు ముందస్తు సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వ సహాయం అందడంతో తమకు పెద్ద ఊరట లభించిందని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), మార్చి 30, ప్రభాతవార్త**

ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, డిఆర్వో విజయసారధి, ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి 247 అర్జీలను స్వీకరించి నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

# పేదల సొంతింటి కల సాకారం





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ,పాల్గొన్న లబ్దిదారులు

**మొదటిపేజీ తరువాయి....** టిడ్కో ఇళ్లకు భూమి పూజ 2018లో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేశారని, గత వైసిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల లబ్ధిదారులపై కక్ష సాధింపు చర్యలకు దిగిందని, కేవలం టిడ్కో ఇళ్లకు రంగు మార్చి లబ్ధిదారులకు ఇవ్వకుండా మోసంచేశారన్నారు. తనతండ్రికి,పెదనాన్నకు సహకరించిన విధంగా తనకు కూడా సహకారం అందచేయాలని నేనుకూడా వారికంటే ఎక్కువఅభివృద్ధి చేసి చూపుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. లబ్ధిదారులు టిడ్కో ఇళ్లలో చేరాలన్నారు. గతంలో ఇళ్ల కోసం డబ్బులు కట్టి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో తొలగించిన వారు తమకు డబ్బులు ఇవ్వాలంటే వెనక్కి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇళ్లు కావాలని అడిగితే మిగిలిపోయిన ఇళ్లను వారికి కేటాయిస్తామని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం జిల్లాకలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో తాడిపత్రిలో మాత్రమే పట్టణానికి దగ్గరగా ఉండే విధంగా టిడ్కోఇళ్లను నిర్మించడం జరిగిందన్నారు. తాడిపత్రిలో 1024 ఇళ్లను ప్రారంభించడం జరిగిందని జిల్లావ్యాప్తంగా దాదాపు 3వేలమంది ఇళ్లు నిర్మించుకున్నారని నిర్మాణాలు పూర్తయినగృహాలు అన్ని సోమవారం ప్రారంభించడం జరిగిందన్నారు. లబ్ధిదారులందరూ ఇళ్లలో చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని కాలనీ అత్యంత సుందరంగా ఏర్పాటు అయిందన్నారు. గతంలో మొత్తాలు చెల్లించిన వారికి జాబితాలో లేకపోతే వారు చెల్లించిన డబ్బులు వెనక్కి ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, వారు కోరుకుంటే మిగిలిపోయిన ఇళ్లలో వారికి కేటాయిస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన లబ్ధిదారులకు భోజనం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్‌లు స్వయంగా వారికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శైలజ, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహశీ ల్దార్ సోమశేఖర్, గన్నెవారిపల్లి మాజీ సర్పంచ చింబిలి వెంకటరమణ, టిడిపి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు. రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ధరణిబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పేదల అభ్యున్నతికి పీ 4 ప్రాజెక్టులో మార్గదర్శకులుగా తయారుకండి

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి టౌన్, మార్చి 30, ప్రభాతవార్త**

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ 4 ప్రాజెక్టులో పేదలకు సేవలందించి మార్గదర్శకులుగా నిలవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి సాయి అరామం లో నిర్వహించిన పి 4 ప్రాజెక్టు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 సాధనే ధ్యేయంగా పేదల అభ్యున్నతికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. మహిళా అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. అంతే కాకుండా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. పి 4 కార్యక్రమం కింద పుట్టపర్తి నియోజకవర్గం లో 7890 పేద కుటుంబాలు ఉంటే 3723 బంగారు కుటుంబాలను 783 మంది మార్గదర్శకులు వీరిని దత్తతకు తీసుకున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఉద్దేశంతో చేపట్టిన పీ 4 ప్రాజెక్టులో భాగస్వాములైన సామకోటి ఆదినారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, శ్రీరామ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నటరాజ్, ఆర్ డి టి డైరెక్టర్ రఘురాం, ఓడిసి మండలం జనార్దన్ రెడ్డిని ప్రత్యేకంగ అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, మాజీ మంత్రి, ఆర్డీవో సువర్ణ, సి పి ఓ అశోక్ కుమార్, జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య పి4 అధికారి స్వాతి తదితరులుపి4 లో భాగస్వాములైన వారిని సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గాన్ని కుటీర పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## పీ4 విధానంతో పేద కుటుంబాలకు ఆర్థిక బలం

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



పీ4 సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త:**



ఔత్సాహికులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గాన్ని కుటీర పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేసి ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం"గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన విజన్2047 దిశానిర్దేశంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ప్రజావేదికలో నిర్వహించిన మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమం ఏడాది పూర్తి సందర్భంగా అధికారులు, పీ4 విధానంలో మార్గ దర్శకులుగా నిలిచిన వ్యక్తులను ఎమ్మెల్యే సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత బాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా పీ4 విధానం ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థికంగా బాటలు వేసినట్లు తెలిపారు. కళ్యాణ దుర్గం సమీపంలోని తిమ్మసముద్రం వద్ద ఉన్న తిశిIIది భూముల్లో ఔత్సాహికులు ముందుకు వస్తే పేపర్ ప్లేట్లు, గ్లాసులు, చెక్క స్పూన్లు, ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీ వంటి చిన్న పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. కుటీర పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అవసరమైతే ఇతర కంపెనీలతో చర్చించి సీఎస్సార్ నిధుల ద్వారా సహాయం అందించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. పీ4 విధానం లక్ష్యం పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించడమేనని ఆయన అన్నారు. అలాగే ప్రాంతంలోని పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో అమెరికాలో ఉన్న మిత్రుల సహకారంతో సైకిళ్ల అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్న వారికి సమాజం తప్పకుండా తోడుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# నేడే బాధ్యతల స్వీకరణ.. నేడే పదవీ వవిరమణ



జడ్పీ సిఈఓగా ఆర్.సుధాకర్‌రెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 30 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ సీఈఓగా సుధాకర్‌రెడ్డిని నియమిస్తు ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పుట్టపర్తి డిడిఓగా కొనసాగుతున్న సుధాకర్‌రెడ్డిని జిల్లా జడ్పీ సీఈఓగా నియమించారు. ఇక్కడసీఈఓగా కొనసాగుతున్న శివశంకర్‌ను రాష్ట్ర కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా జడ్పీ సీఈఓగా మంగళవారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్న సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ కూడా మంగళవారమే కావడంతో సాయంత్రం పదవీ విరమణ చేయనున్నారు. అదే విధంగా డిఎస్‌జిఎస్‌డబ్ల్యూఓ అధికారిగా నాసరా రెడ్డి నియమించారు. అదే విధంగా డిఆర్‌డిఏలో అడిషనల్ పిడిగా కొనసాగుతున్న ఆర్.సుధాకర్‌రెడ్డిని డిఆర్‌డిఏ పిడిగా నియమించారు. ఇటీవల పదోన్నతులు పొందిన అధికారులకు స్థానాలను కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

# వెలుగు మహిళా సంఘాల నెత్తిన శఠగోపం...

**మొదటిపేజీ తరువాయి....** అక్రమంగా బిల్లులు పొంది మహిళా సంఘం సభ్యుల సొమ్ము వెలుగు శాఖలో పని చేస్తున్నా ఓ పై స్థాయి అధికారి స్వాహా చేసినట్లుగా సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.దీంతో పాటు కార్యాలయంలో నిర్వహించే సమావేశాలకు, శిక్షణా తరగతులకు తక్కువ మంది సభ్యులు వచ్చినప్పటికీ హాజరు శాతం ఎక్కువ చూపి భోజనపు బిల్లులు, స్టేషనరీ బిల్లులు అక్రమ బిల్లులతో నిధులు ఆ శాఖ అధికారులు కాజేస్తున్నట్లు తెలుస్తుంది. అవగాహన లేని అధ్యక్షులు నియామకములనే మండల సమైక్య నిధులు అక్రమంగా స్వాహా చేసి చేతులు దులుపుకుంటున్నట్లుగా తెలిసింది. దీంతోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొద్ది మంది మహిళలుమాత్రమే హాజరైతే అందరూ హాజరైనట్టుగా రికార్డులు చూపి బిల్లులు కాజేస్తున్నట్లుగా తెలుస్తోంది.ఇప్పటికైనా వెలుగు శాఖ ఉన్నతాధికారులు స్పందించి ధర్మవరం శాఖలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగు చూస్తాయని స్వయం సహాయక సంఘ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# పేదరికాన్ని నిర్మూలించడమే పి4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశం

## పేద ప్రజలకు ఓ వరం పి4 కార్యక్రమం..





ఫి,ఫోర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు,ఫి,ఫోర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ శ్రీకర్.



ఫి,ఫోర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ మార్చి 30 ప్రభాతవార్త**

పేదల అసమానతలను తొలగించి వారిని అభివృద్ధి బాటలో నడపాలన్న ఓ గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమం విధానాన్ని అందుబాటులోకి తెచ్చారని జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పి4 కార్యక్రమం ను స్పెషల్ ఆఫీసర్ శ్రీకర్,ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమం అంటే ప్రభుత్వం,ప్రవేటు, ప్రజల భాగ్యస్వాములతో బంగారు కుటుంబాలను ఉన్నత వర్గాలకు చెందిన వారి చేయూతతో పాటు ఇతర ప్రైవేటు వ్యక్తుల భాగ్యస్వాములతో ఆర్థికంగా ఆ కుటుంబాలు అభివృద్ధి చెంది అందరితో సమానంగా నిలవాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో దాదాపు 4,108 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని మార్గదర్శకులుగా 932 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వారు బంగారు కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు ఈ మార్గదర్శకులు తోడ్పాటును అందించడం తద్వారా సమాజంలో వారిని ఉన్నత స్థాయికి చేర్చడం జీవిత విధానంతో మార్పులు తెలుసుకోవడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీకర్ మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో 7,500 మంది బంగారు కుటుంబాలను ఇప్పటిదాకా వారి ని పరిగణలోకి తీసుకోవడం జరిగింది. బంగారు కుటుంబాలు అంటే వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో వారిని సర్వే చేసి గుర్తించడం జరిగింది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల కంటే మడకశిర నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాలన్నదే ముఖ్య ఉద్దేశం అని అన్నారు. పి4 కార్యక్రమన్ని ప్రతి ఇంటింటికీ ఏప్రిల్ మూడవ తేదీ వరకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం కల్పిస్తున్నాయన్నారు . నియోజకవర్గంలో ఈ పేదరిక నిర్మూలన అనేది ప్రాథమిక సూత్రంగా తీసుకునే వెళ్తామన్నారు.పి4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు సాయం అందించడమే కాకుండా పేద విద్యార్థులకు కంప్యూటర్. 10వ తరగతి ఎగ్జామ్ ఫీజు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఎమ్మెల్యే చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్. ఎంపీడీవో సోను బాయ్. రాష్ట్ర వక్కలిగా ఛైర్మన్ లక్ష్మీనారాయణ. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి. ఐదు మండలాల కన్వీనర్లు నాగరాజు.ఈరన్న. తిప్పేస్వామి .నాగరాజు. కృష్ణమూర్తి. లక్ష్మీ నరసప్ప. సింగిల్ విండో అధ్యక్షుడు దాసిరెడ్డి. ఏఐపీసీ డైరెక్టర్ రామకృష్ణ.జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. మాజీ ఎంపీపీ పాండురంగప్ప. మెప్మా సిబ్బంది. అధికారులు ప్రజలు. మహిళలు.తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర టెంపుల్ డైరెక్టర్ చిన్న పోళ్ళు లక్ష్మీనారాయణకి ఘన సత్కారం

**కొత్తచెరువు మార్చి 30 పుట్టపర్తి**



డైరెక్టర్ లక్ష్మినారాయణను సత్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె.

నియోజకవర్గంలో నిర్వహించిన శి4 కార్యక్రమంలో భాగంగా, శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ చిన్న పో ళ్ళు లక్ష్మీనారాయణ అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం గౌరవపూర్వకంగా ఆయనను పుట్టపర్తి సాయి ఆరం నందు ఆయనకు పూలమాలలు వేసి దుస్సాల వాళ్ళతో ఘనంగా సత్కరించారు అనంతరం ప్రశంసా పత్రం అందజేశారు ఈ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లెరఘునాథ్‌రెడ్డి చేతులమీదగా అందుకోవడం నాకుఎంతో సంతోషంగా గౌరవంగా ప్రధంగా భావిస్తున్నాను అన్నారు. ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తూ, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తోంద నీ ఆయన తెలిపారు.

# పివికేకే ఐటీ కళాశాలలో మైండ్‌ఫుల్‌నెస్ కార్యక్రమం





ప్రముఖ మానసిక వికాస నిపుణుడు డా.బాలాజీ సన్మానిస్తున్న దృశ్యం , పాంప్లెట్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 30 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంలోని రుద్రంపేట రోడ్డులో ఉన్న పివికేకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో హ్యూమానిటీస్ అండ్‌సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక బలం, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో మైండ్‌ఫుల్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ మానసిక వికాస నిపుణుడు డా.బాలాజీ మాట్లాడుతూ.. నేటిసమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన, పోటీ వాతావరణం వంటి అంశాలను స్పష్టంగా వివరించారు. ఈఒత్తిడిని ఎలా నియంత్రించాలి, సానుకూలదృక్పథంతో ఎలా ముందుకు సాగాలి, కెరీర్‌లో ఉన్నత స్థానాలను ఎలా సాధించాలి అనే విషయాలను ఉదాహరణలతో వివరించారు. ఇంకా ప్రముఖ నేషనల్ యూత్ డెవలప్మెంట్ అడ్వైజర్ భరత్ మాట్లాడుతూ..విద్యార్థులు తమ జీవితంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమయపాలన, క్రమశిక్షణ, లక్ష్య సాధన వంటి విలువలను అలవాటు చేసుకోవాలని సూచించారు. మానసిక వికాసం కోసం సానుకూల ఆలోచనలు, ధ్యానం, ఆత్మపరిశీలన ఎంతో అవసరమని తెలిపారు. తదుపరి ప్రిన్సిపల్ డా.బండిరమేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.కె.మనోహర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో అలవాటు చేసుకోవలసిన మంచి అలవాట్లు, సమయ నిర్వహణ, పఠనంపై దృష్టి, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా వ్యక్తిత్వ వికాసంలో కూడా ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా.టి.లక్ష్మినరసప్ప, బాలాజీ సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ పి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత పెంపొందించేందుకే ఐవిఆర్‌ఎస్ అమలు - జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి, మార్చి 30, ప్రభాతవార్త**



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

రిజిస్ట్రేషన్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ఐ.వి.ఆర్.ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లాకలెక్టర్ శ్యాంప్రసాద్‌స్పష్టం చేశారు. సోమవారం యంత్రాంగం, వివిధ ప్రజా సంక్షేమ, పరిపాలన అంశాలపై కలెక్టర్ ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్లెంట్, ఆర్‌ఓఆర్ భూమి కొలతలు, హక్కుల పత్రాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలన్నారు. జిల్లాలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, భూ యజమానుల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. పిజిఆర్‌ఎస్ ద్వారా ప్రజలనుండి వచ్చే అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో సేవా హక్కు చట్టం ప్రకారం గడువు దాటిన దరఖాస్తులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల తనిఖీ, ఇతర ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే జనగణన ప్రక్రియకు సంబంధించి ప్రాథమిక కసరత్తు ప్రారంభమైందని, జిల్లాలో ఎన్యుమరేటర్ల నియామకం, శిక్షణ, మ్యాపింగ్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్ ,డిఆర్‌ఓ విజయసారధి, ఏడీ రిసర్వే విజయశాంతి, అధికారులు పాల్గొన్నారు